# 03 September 2018 Telugu Current Affairs

## కొంగరకలాన్‌లో ప్రగతి నివేదన సభ

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రగతి నివేదన పేరుతో సెప్టెంబర్ 2న భారీ బహిరంగ సభ నిర్వహించింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నాలుగేళ్లలో చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడానికి దీనిని వేదిక చేసుకుంది. ఈ సందర్భంగా ఢిల్లీకి గులాములుగా ఉండాలో, లేక తెలంగాణ గులాబీలుగా ఉండాలో ప్రజలే నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అధికారం మన చేతిలో ఉంటేనే ఆత్మగౌరవంతో నిర్ణయాలు తీసుకోగలమని, 50 ఏళ్ల కింద తమిళ ప్రజలు పోరాడిన తరహాలో ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. తదుపరి ఎన్నికల్లో అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి సభకు విన్నవించారు. ప్రగతి నివేదన సభకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది హాజరయ్యారని ప్రభుత్వ వర్గాల సమాచారం. గత కొద్ది రోజులుగా తెలంగాణలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయని మీడియాలో వస్తున్న కథనాల నేపథ్యంలో ఈ బహిరంగ సభ నిర్వహించడం కూడా అసెంబ్లీ రద్దుకు సూచనగా కనిపిస్తుందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

టిట్ బిట్స్:

ఏమిటి: ప్రగతి నివేదన పేరుతో భారీ బహిరంగ సభ

ఎవరు: తెలంగాణ ప్రభుత్వం

ఎప్పుడు: సెప్టెంబర్ 2

ఎక్కడ: కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా

ఎందుకు: 2014 నుంచి తెరాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాల నివేదనకు

## ఇటలీ గ్రాండ్‌ప్రి విజేత హామిల్టన్

మెర్సిడెస్ జట్టు డ్రైవర్ లూయిస్ హామిల్టన్ సెప్టెంబర్ 2న జరిగిన ఇటలీ గ్రాండ్‌ప్రి ఫార్ములావన్ రేసులో విజేతగా నిలిచాడు. 53 ల్యాప్‌ల ఈ రేసును హామిల్టన్ గంటా 16 నిమిషాల 54.484 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ సీజన్‌లో హామిల్టన్‌కిది ఆరో విజయంకాగా, కెరీర్‌లో 68వ టైటిల్. రేసులో ఫెరారీ డ్రైవర్ రైకోనెన్ రెండో స్థానంలో నిలవగా, మెర్సిడెస్‌కే చెందిన బొటాస్ మూడో స్థానం పొందాడు. భారత్‌కు చెందిన ఫోర్స్ ఇండియా డ్రైవర్లు ఒకాన్, పెరెజ్ వరుసగా ఏడు,

Vyoma.net

ఎనిమిది స్థానాల్లో నిలిచారు.

టిట్ బిట్స్:

ఏమిటి: ఇటలీ గ్రాండ్‌ప్రి ఫార్ములావన్ 2018 విజేత

ఎవరు: లూయిస్ హామిల్టన్ (మెర్సిడెస్ డ్రైవర్)

ఎప్పుడు: సెప్టెంబర్ 2

ఎక్కడ: ఇటలీ

## రైళ్లలో భద్రతకు 'రైల్ సురక్ష' యాప్

రైలు ప్రయాణికులు ఎదుర్కొనే భద్రతా పరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం 'రైల్ సురక్ష' పేరుతో రైల్వే శాఖ ఒక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ప్రయాణికులు తన సమస్యను యాప్‌లో సమర్పించగానే ఆ సందేశం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌లో ఉన్న కంట్రోల్ రూం(182)కు చేరుతుంది. అక్కడి సిబ్బంది ఫోన్ లొకేషన్‌ను గుర్తించి రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్)లేదా గవర్నమెంట్ రైల్వే పోలీస్ (జీఆర్‌పీ)లను అప్రమత్తం చేస్తారు.

టిట్ బిట్స్:

ఏమిటి: రైళ్లలో భద్రతకు 'రైల్ సురక్ష' పేరుతో మొబైల్ యాప్

ఎవరు: రైల్వేశాఖ

ఎప్పుడు: సెప్టెంబర్ 2

ఎక్కడ: దేశావ్యాప్తంగా

ఎందుకు: ప్రయాణికుల భద్రత సమస్యల సత్వర పరిష్కారం కోసం

## విద్యుత్ సౌకర్యం లేని కుటుంబాలు 2.3 కోట్లు: ఇండియాస్పెండ్

దేశంలో ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని కుటుంబాలు దాదాపు 2.3 కోట్లు ఉన్నాయని ఇండియాస్పెండ్ అనే సంస్థ నివేదిక తెలిపింది. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 31,022 అని, గ్రామీణ ప్రాంతాల్లో 14–18 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థుల్లో 25% (దాదాపు 9 కోట్లు)మాతృభాషలోని పాఠ్య పుస్తకాలను కూడా చదవలేకపోతున్నారని వెల్లడించింది. ఈ మేరకు పలు ప్రభుత్వ నివేదికలను

Vyoma.net

విశ్లేషించిన ఇండియాస్పెండ్ 2018 ఆగస్టు 29న ఈ వివరాలు వెల్లడించింది.

నివేదిక ముఖ్యాంశాలు

- దేశంలో ఉన్న 640,932 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా వంద శాతం విద్యుదీకరణ సాధించామని కేంద్రం ప్రకటించింది. అయితే దేశంలో 89 శాతమే (195 మిలియన్లు) విద్యుదీకరణ జరిగిందని, ఇంకా 2.3 కోట్ల కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం లేదని అధ్యయనంలో తేలింది.

- కేంద్రం 2000 సంవత్సరంలో ప్రారంభించిన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 1,78,184 రహదారులను అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికీ 31,022 గ్రామాలకు రహదారులు నిర్మంచలేదు. ఈ పథకం కింద 31 మార్చి, 2018 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో 626,377 కి.మీ. రోడ్లను నిర్మించారు.

- కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 8న లోక్‌సభకు తెలిపిన వివరాల ప్రకారం దేశంలో 2.89 లక్షల గ్రామాల్లో 1.7 మిలియన్ల గ్రామాలకు స్వచ్ఛమైన తాగు నీరు పాక్షికంగానే అందుబాటులో ఉండగా, 62,582 గ్రామాల్లోని ప్రజలు కలుషిత నీటినే తాగుతున్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లో 14–18 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థుల్లో 25% (8 కోట్ల మంది) మాతృభాషలోని పాఠ్య పుస్తకాలను కూడా చదవలేకపోతున్నారు. సగం మందికిపైగా మూడంకెల సంఖ్యను ఒక అంకెతో గుణించడం కూడా చేయలేకపోతున్నారు.

- మొబైల్ ఫోన్ సేవలు ప్రారంభమై 23 ఏళ్లు గడిచినా ఇప్పటికీ 43,000 గ్రామాలకు మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. నెట్‌వర్క్ ఉన్నచోట్ల సరైన విద్యుత్ సరఫరా లేదు. అత్యధికంగా ఒడిశాలో 9,940 గ్రామాలకు మొబైల్ ఫోన్ సర్వీస్‌లు అందుబాటులో లేవు.

- 2017 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో 19 శాతం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ)22 శాతం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో(సీహెచ్‌సీ) 30 శాతం సిబ్బంది కొరత ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల మందికి ఒక ఆరోగ్య ఉప కేంద్రం ఉండగా 30 వేల మందికి ఒక పీహెచ్‌సీ, 1.20 లక్షల మందికి ఒక సీహెచ్‌సీ ఉన్నాయి. పీహెచ్‌సీల్లో డాక్టర్ల కొరత 12%, నర్సుల కొరత 60% దాకా ఉంది. 73% ఉప ఆరోగ్య కేంద్రాలు శివారు గ్రామాలకు 3 కి.మీ. పైగా దూరంలో ఉన్నాయని కాగ్ నివేదిక స్పష్టం చేసింది.

Vyoma.net

## మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్ పుస్తకావిష్కరణ

ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా ఏడాది కాలంలో తన అనుభవాలు, చేపట్టిన కార్యక్రమాలతో 'మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్: ఎ ఇయర్ ఇన్ ఆఫీస్' పేరుతో వెంకయ్యనాయుడు రాసిన పుస్తకాన్ని ప్రధాని మోదీ సెప్టెంబర్ 2న ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణ నేతలపై కాకుండా రాజకీయ పార్టీలపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి ఇంకో పార్టీలో చేరేవారు ముందుగా రాజీనామా చేసి పార్టీ వీడాలని సూచించారు.

టిట్ బిట్స్:

ఏమిటి: మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్: ఎ ఇయర్ ఇన్ ఆఫీస్ పుస్తకావిష్కరణ

ఎవరు: ప్రధాని మోదీ

ఎప్పుడు: సెప్టెంబర్ 2

ఎక్కడ: విజ్ఞాన్ భవన్, న్యూఢిల్లీ

ఎందుకు: తన సంవత్సర పదవీకాలం అనుభవాలతో వెంకయ్య నాయుడు పుస్తకం రాయగా

## పటేళ్లకు రిజర్వేషన్లపై హార్దిక్ ఆమరణ దీక్ష

గుజరాత్‌లో పటేళ్లకు రిజర్వేషన్లతోపాటు రైతు రుణమాఫీ చేయాలంటూ పటీదార్ ఉద్యమనేత హార్దిక్ పటేల్ అమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడు. సెప్టెంబర్ 2తో ఈ దీక్షకు 9 రోజులు పూర్తయ్యాయి. అతని ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తుంది. ఈ నేపథ్యంలో హార్దిక్ తన ఆస్తులను పంచుతూ వీలునామా రాశాడు. ' బ్యాంకు ఖాతాలో డబ్బులు, తన జీవితగాథపై వస్తున్న పుస్తకం హూ టుక్ మై జాబ్‌పై వచ్చే రాయల్టీ, ఇన్సూరెన్స్ డబ్బులు, తన కారు అమ్మగా వచ్చిన మొత్తాన్ని తల్లిదండ్రులు, చెల్లెలితోపాటు మూడేళ్ల క్రితం పటీదార్ ఉద్యమంలో చనిపోయిన 14 మంది పటేళ్లకు సమానంగా పంచాలని వీలునామాలో హార్దిక్ పేర్కొన్నాడు.

టిట్ బిట్స్:

ఏమిటి: పటేళ్లకు రిజర్వేషన్లపై హార్దిక్ ఆమరణ దీక్ష

ఎవరు: హార్దిక్ పటేల్

Vyoma.net

ఎప్పుడు: ఆగస్టు 25 నుంచి

ఎక్కడ: గుజరాత్

ఎందుకు: పటేళ్లకు రిజర్వేషన్లు కల్పించాలని చేస్తున్న పటీదార్ ఉద్యమంలో భాగంగా

## మారిషస్ నుంచి అత్యధిక ఎఫ్‌డీఐలు

భారత్‌లోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) విషయంలో మారిషస్ మళ్లీ అగ్రస్థానంలో నిల్చింది. 2017–18లో మొత్తం ఎఫ్‌డీఐలు 36.31 బిలియన్ డాలర్ల నుంచి 37.36 బిలియన్ డాలర్లకు పెరగగా మారిషస్ నుంచి 13.41 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. అంతక్రితం ఏడాది ఇవి 13.38 బిలియన్ డాలర్లు. సింగపూర్ నుంచి పెట్టుబడులు 6.52 బిలియన్ డాలర్ల నుంచి 9.27 డాలర్లకు పెరగ్గా, నెదర్లాండ్స్ నుంచి ఎఫ్‌డీఐలు 3.23 బిలియన్ డాలర్ల నుంచి 2.67 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

- తయారీ రంగంలో 2016-17లో 11.97 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా ఈ సంవత్సరం 7.06 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి.
- కమ్యూనికేషన్స్ సర్వీసుల్లో పెట్టుబడులు 5.8 బిలియన్ డాలర్ల నుంచి 8.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి.
- రిటైల్, హోల్‌సేల్ వ్యాపారాల విభాగంలోకి విదేశీ పెట్టుబడులు 2.77 బిలియన్ డాలర్ల నుంచి 4.47 బిలియన్ డాలర్లకు పెరిగాయి.
- ఆర్థిక సేవల రంగంలోకి ఎఫ్‌డీఐలు 3.73 బిలియన్ డాలర్ల నుంచి 4.07 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

టిట్ బిట్స్:

ఏమిటి: భారత్ లోకి వస్తున్న ఎఫ్‌డీఐల వివరాలు

ఎప్పుడు: 2017-18లో

ఎక్కడ: మారిషస్ నుంచి అత్యధికంగా

## పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం నిలిపివేసిన అమెరికా

Vyoma.net

ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడంలో పాకిస్థాన్ విఫలమైనందున 300 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.2100 కోట్లు) ఆర్థిక సహాయాన్ని అమెరికా నిలిపివేసింది. డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన దక్షిణాసియా విధానానికి మద్దతు తెలపకపోవడం, హక్కానీ నెట్‌వర్క్, లష్కర్ ఈ తోయిబా వంటి ఉగ్ర సంస్థలపై చర్యలు తీసుకోనందుకు కోయిలేషన్ సపోర్ట్ ఫండ్ స్కీం కింద చేయాల్సిన సాయాన్ని నిలిపివేయాలని నిర్ణయించినట్లు అమెరికా రక్షణశాఖ పెంటగాన్ వివరించింది. అమెరికా విదేశాంగ మంత్రి మైక్‌పాంపియో సెప్టెంబర్ 5న పాక్ నూతన ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు.

## డిజిటల్ ఇళ్ల నంబర్లకు అనుబంధంగా ప్రత్యేక యాప్

పట్టణ ప్రాంతాల్లో ఇళ్లకు త్వరలో డిజిటల్ డోర్ నంబర్లు (డీడీఎన్) ప్రవేశపెడుతున్న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ దీనికి అనుబంధంగా మొబైల్ యాప్ తీసుకురానుంది.

vyoma.net

పట్టణ ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన సమాచారం కూడా ఇదే యాప్‌లో ఎప్పటిప్పుడు అందుబాటులోకి తెస్తారు. ప్రత్యేకించి కొత్తగా ప్రవేశపెట్టే పౌర సేవలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం కూడా ఉంటుంది.

★తాగునీటి సరఫరాకు ఏ ప్రాంతంలోనైనా అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగా సమాచారాన్ని పెట్టి అప్రమత్తం చేస్తారు. చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ప్రస్తావిస్తారు.

★వివిధ కారణాలతో రహదారులు దెబ్బతిని రవాణాకు అంతరాయం ఏర్పడితే ఆ విషయాన్ని యాప్‌లో పెట్టి అటు వైపు వెళ్లొద్దని సూచించి ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తారు.

★పట్టణ ప్రాంతాల్లో ఎదురయ్యే వివిధ సామాజిక సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవచ్చు, అధికారులకు సమాచారాన్ని ఎలా అందించాలో సూచిస్తారు.

## హోటల్‌కు చేరకముందే ఆర్డర్

'డైనో'యాప్‌ను ప్రారంభించిన మంత్రి పితాని

హోటల్‌కు చేరుకోకముందే అక్కడి ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేసుకునే వెసులుబాటు ఉండే 'డైనో' యాప్‌ను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభించారు

## జపనీస్ భాషలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు జపనీస్ భాషలో ప్రతిభ చాటారు

విజయవాడలోని ఈడుపుగల్లు ఐఐటీ అకాడమీలో 10 మంది విద్యార్థులకు మూడు నెలల పాటు జపనీస్ భాషపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. వీరిలో ఎస్.మౌనిక, ఎస్.కల్పన, బి.అనీష, ఎమ్ .సుకన్య, మమత ఉత్తీర్ణత సాధించినట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష జూన్ 1న ఢిల్లీలో జరిగిందని తెలిపారు

స్మార్ట్ వీధిదీపాల ప్రాజెక్టులో ప్రపంచ రికార్డు సృష్టించడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించినట్లు ఇంధన శాఖ తెలిపింది. అప్రమత్తత నిర్వహణ వ్యవస్థ(అలెర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ‘‘ఈ వ్యవస్థ ఏర్పాటుతో పంచాయతీల్లో ఎల్‌ఈడీ వీధి దీపాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదునైనా పరిష్కరించే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన యంత్రాంగం అందుబాటులోకి వస్తుంది. దేశంలో తొలిసారిగా దీన్ని అమలు చేస్తున్నాం. ప్రభుత్వ విభాగాల్లో జవాబుదారీతనం పెరగడంతో పాటు తమ ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాన్న సంతృప్తి ప్రజలకు కలుగుతుంది’’ అని సీఎం చెప్పినట్లు వివరించింది.

Vyoma.net